
AVM

# జెముడు కాకి

బడి వదలగానే గ్రామంలో అక్షరాస్యుల జాబితా తయారుచేయడానికి గిరిజనవాడ వెళ్ళాను. సర్వే చేస్తూ వెంకట్రావు ఇంటికి చేరాను. పదేళ్ళ నుంచి అదే గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నందున దాదాపు అందరి పేర్లు నాకు కరతలామలకం. మండల అధికారుల ఆదేశానుసారం మరలా ఇంటింటికీ తిరిగి మార్పులూ చేర్పులూ ఉంటే వివరాలు నమోదు చేసుకుంటూ వస్తున్నాను.

వెంకట్రావు ఇంటి బయటే నిల్చొనున్నాడు. "నమస్కారం సార్!" అంటూ ఇంట్లోకి వెళ్లి కుర్చీ తెచ్చి కూర్చోమన్నాడు. "అమ్మ కన్పించడం లేదే...?" అన్న నా మాట పూర్తికాకుండానే "మా అమ్మ చనిపోయి పదిరోజులవుతోంది సార్!" అన్న వెంకట్రావు మాటతో విభ్రాంతుడనయ్యాను.

ఎంతో హుషారుగా, ఇంట్లే అన్నీ తానే అయి పనిచేసుకుపోయే రంగమ్మ మరణించడం బాధ కలిగించింది. ఎప్పుడయినా ఎక్కడయినా కన్పిస్తే ఆప్యాయంగా పలుకరించేది. బడికి వచ్చి మనుమడి చదువుని గురించి ఎక్కువగా మాట్లాడుతుండేది. కొడుకు కూడా నా దగ్గర చదువుకున్నవాడే! కొడుకుకి ఉద్యోగం రాకపోయినా మనుమడైనా ఉద్యోగం చేస్తే చూడాలని ఆమె కోరిక.

"మా అమ్మ చావు గురించి మాకేమీ దిగులు లేదు సార్! ఏ జబ్బు లేకుండా రాత్రి పూట నిద్రలోనే స్వర్గానికి చేరింది. కానీ నా మనసులో ఒకటే బాధ. ఆ బాధ చిన్ననాటి గురువైన మీతో తప్పితే ఎవ్వరికి చెప్పుకోను?" అంటూ కథ అంతా చెప్పుకొచ్చాడు. ఇంట్లో కూడా ఎవ్వరూ లేనట్లుంది. నేను కుర్చీలో కూర్చుని వింటున్నాను.

* * *

ఒరేయ్! వెంకా! నీవు పొలం పోగానే నేను పక్కింటి నరసయ్య గారింటికి వెళ్ళాను. తిరిగి వచ్చేసరికి ఇంట్లోకి జెముడుకాకి దూరింది. నేను లోపలికి వచ్చేసరికి నా ఎదురుగానే ఎగిరిపోయింది. అది ఇంట్లోకి రావడం అరిష్టం. అప్పటికీ ఇంట్లో పసుపు నీళ్ళు చల్లాను. మీ నాయన కూడా జెముడు కాకి ఇంట్లోకి వచ్చిందని చెప్పినా లెక్క చేయకుండా తర్వాత మూడు నెలలలోపే పొలం వద్ద పాము కరిచి కాలం చేసాడు. పోనీ గుడి దగ్గర మహేశ్వర స్వామిని కనుక్కోరా? ఏదైనా శాంతి చేస్తే దోషం పోతుందేమో! అంటున్న అమ్మ మాటలు వింటూ కూడా ఆమె మాటలు పెద్దగా పట్టించుకోలేదు.

నేను పదవతరగతి దాకా చదువుకొన్నది మీకు తెలుసు. ఈ మూఢ నమ్మకాలంటే నాకు అసలు నమ్మకం లేదు. కానీ అమ్మ, దానికి తగ్గట్టు నా భార్య మాటలు కాదనలేక ఒక రోజు గుడిలోని మహేశ్వరస్వామి దగ్గరకు పోయాను.

ఆ రోజు శుక్రవారం. స్వామి చాలా బిజీగా ఉన్నాడు. అయినా తీరిక చేసుకొని నా దగ్గరకు వచ్చి విషయం అడిగాడు. మా నాన్నగారు కొంతకాలం గుళ్ళో స్వీపరుగా పనిచేసారు. ఆ మొహమాటం కాబోలు... ఓపిగ్గా నేను చెప్పిందంతా విన్నారు.

**తిప్పావఝుల సుబ్రహ్మణ్యం**

జెముడు కాకి ఇంట్లోకి ప్రవేశిస్తే మృత్యు గండం అంటారు. మీరు ఆరు నెలలు ఇంటికి తాళం వేసి వేరే ఇంట్లో ఉంటే మంచిది. ఇంట్లో ఎవరికైనా ఆపద సంభవిస్తే ఆ తరువాత అను కొని ప్రయోజనం ఉండదు అంటూ సలహా యిచ్చాడు.

కొంచెం ఆధునిక భావాలు కలిగిన నాకు స్వామి మాటలు చెవికెక్కలేదు. అదీకాక స్వంత ఇల్లు వదిలి వేరే ఇంట్లో అద్దెకుండడం మాట లా? అసలే మధ్య తరగతి కుటుంబం. ఈ విషయం ఇంట్లో అసలు చెప్పలేదు. ఏవో కుంటిసాకులు చెప్పి తప్పించుకున్నాను.

ఇంట్లో అమ్మపోరు ఎక్కువైంది. నా భార్య కూడా భయస్థురాలు. మా అమ్మకు సపోర్టు. అమ్మకు చెప్పి, అమ్మకు కూడా తెలిసిన కృష్ణ స్వామి వద్దకు వెళ్ళి విషయం వెళ్ళడించాను.

కృష్ణస్వామి టీచరుగా పనిచేసి రిటైరు అయినారు. నాబోటి పేదవారు ఎవరైనా పోతే వారికి తోచిన సలహాలిస్తుంటారు. టీచర్‌గా పనిచేసినందున లోకానుభవం ఎక్కువ. కాలా నికి తగ్గ సలహాలిస్తుంటారు.

కళ్ళు మూసుకొని కాసేపు ఆలోచించాడు. వెంకట్రావూ! కాలం మారుతోంది. ఇళ్ళు ఖాళీ చేయడమంటే మాటలా? మొదలే మీ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగులేదు. దానికి తోడు బాదుగ ఖర్చులు. నాకు తెలిసినంత వరకూ స్వంత ఇంటికి ఎలాంటి పట్టింపులూ లేవు. ఆదివారం ఇల్లు శుభ్రం చేసి, మా యింటికి రా! మంత్రిం



ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, ఢిల్లీ తెలుగుసాహితి ఆధ్వర్యంలో ఢిల్లీలో 'తెలుగు వికాసం భాషా మహోత్సవం' సభలో అధికార భాషా సంఘ అధ్యక్షులు డా॥ ఏ.బి.కె. ప్రసాద్ నుంచి మెమెంటో అందుకుంటున్న తెలుగు సాహితీ సంయుక్త కార్యదర్శి శ్రీమతి కందుకూరి వెంకట మహాలక్ష్మి, ప్రక్కన ఆంధ్రప్రదేశ్ భవన్ కమీషనర్ శ్రీ సి. విశ్వనాథ్, శ్రీ వేణుధర్‌రెడ్డి వున్నారు.

చిన పసుపునీరు ఇస్తాను. ఆ పసుపు నీళ్ళు ఇంటి చుట్టూ జల్లు అని చెప్పాడు.

ఇంత చిన్న విషయానికి కూడా నీలాంటి చదువుకున్నవాడు బెంబేలు పడితే ఎలా? మీ అమ్మ ముసిలావిడ. చాదస్తం మనిషి. ఆమె సంగతి పట్టించుకోబాకు. కావాలంటే ఆమెకు నేను చెబుతాను, అని చెబుతున్న కృష్ణస్వామి దగ్గర సెలవు తీసుకొని ఇంటికెళ్ళాను.

ఇంటికివచ్చి అమ్మతో కృష్ణస్వామి చెప్పిన విషయాలు పూసగ్రుచ్చినట్లుగా చెప్పాను. కృష్ణ స్వామిపై ఉన్న గౌరవంతో కాబోలు అమ్మ సంతృప్తి చెందింది. ఆదివారం నాడు స్వామి చెప్పినట్లు ఇంటిని శుద్ధి చేసింది. తరువాత రెండు మూడు రోజులు గడిచాయి. మూడో రోజు రాత్రి నిక్షేపంలా ఉన్న మా అమ్మ నిద్ర లోనే శాశ్వతంగా కనుమూసింది.

కర్మకాండలు జరిపించాము. ఇల్లంతా తానే అయి, కుటుంబంలోని అందరి విషయాలూ పట్టించుకుంటూ 'కొట్లో'కి పోయి వారానికి సరిపడా సరకులు కొని తెచ్చి, ఆ రోజు రాత్రే అమ్మ పోవడం మా అందరికీ తీరని లోటు. అమ్మ చనిపోవడానికి కారణం జెముడుకాకి ఇంట్లోకి ప్రవేశించడమేనా? మహేశ్వరస్వామి మాటను నేను అమలు చేయక అమ్మతో అసలు ఆ విషయమే చెప్పకపోవడమేనా? ఇదీ నా మనసులోని వేదన! ఆ రోజు నుంచి అమ్మ అంత అకస్మాత్తుగా మరణించడానికి నేనే కారణ మని, కన్నతల్లిని నేనే ఆధునిక భావాలతో నిర్ల క్ష్యంగా పోగొట్టుకున్నాననే ఫీలింగ్ బలంగా ఏర్పడింది" అంటూ ఆవేదనగా మాట్లాడుతున్న వెంకట్రావుతో "ఎవరి చావుకు ఎవరు బాధ్యు లు? మన చేతిలో ఏమీ లేదు. ఆ రోజుతో మీ అమ్మకు ఈ లోకంతో ఋణం తీరిపోయి స్వర్గం చేరింది. ఇందులో నీ తప్పు ఇసుమంత కూడా లేదు. ఆ సంఘటనను గురించి పూర్తిగా మరిచి పోయి, నీ జీవితం కొనసాగించు. నీ కుటుం బం బాగోగులు గురించి ఆలోచించు. మీ అమ్మ నాకు కనిపించినపుడు నీ కొడుకు చదువుని గురించి, వాడు ఉద్యోగస్థుడు కావాలనే తాపత్ర యం వెలిబుచ్చుతుండేది. వాడిని బాగా చది వించు. ఆమె ఆశయం నెరవేరితే స్వర్గంలో ఉన్న ఆమె ఆత్మ శాంతిస్తుంది. ఆమె జీవితంలో అన్నీ అనుభవించింది. సుఖంగా స్వర్గం చేరిం ది" అని వెంకట్రావుతో సానుభూతి మాటలు మాట్లాడి బయటకు వచ్చాను.

వెంకట్రావు చెప్పినట్లు జెముడు కాకి రాక మృత్యు ఆగమనమునకు సంకేతమా? వాడి నాన్న-అమ్మలు ఉన్నట్లుండి జెముడు కాకి వారింట్లోకి ప్రవేశించిన కొద్ది రోజులకే ఎందు కు చనిపోయారు? వారి చావు కాకతాళీయ మా? నా మనసులో అలజడి రేపే ఈ ప్రశ్న లకు జవాబులు ఈనాటికీ నాకు అంతుబట్టడం లేదు. మూఢనమ్మకాలు - మూఢాచారాలను ఖండించే నేను ఈ విషయంలో మాత్రం ఆలో చనలో పడ్డాను. ఎందుకంటే వెంకట్రావు నా ప్రియశిష్యుడు కావడమే!

"నేనూ నా భార్యా 'మొదటిరాత్రి' మనసువిప్పి, మా గత జీవితం గురించి ఒకరితో ఒకరం చెప్పుకొన్నాం" చెప్పాడు ఆనంద్ మిత్రుడితో...

"తరువాత ఏమయింది?" ప్రశ్నించాడు మిత్రుడు.

"మళ్ళీ 'మొదటిరాత్రి' ఏర్పాటు చేసు కోవడానికి మూడు సంవత్సరాలు పట్టిం ది..." జవాబిచ్చాడు ఆనంద్.